RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 211 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 11-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


## నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

తేజరిల్లగాను తెలగాణ గేయంబు
అందెశ్రీ కలంబునందముగను
ప్రజల నాల్కపైన పాటగా తానుండి
అమరపురికి నేగె యమరుడయ్యె

విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు
తేనియల్లు ప్రక్రియ రూపకర్త


## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్): & చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




# అందెశ్రీ అస్తమయం


తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ.. జయహే తెలంగాణ

## అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత

మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కేసీఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) మనిషిన్నవాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర -మిగతా 2 లో



## స్పీకర్ పై ధిక్కరణ పిటిషన్



- ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం
- గడువులోగా విచారించని స్పీకర్
- మరోమారు సుప్రీం గడత తొక్కిన బీఆర్ఎస్


న్యూఢిల్లీ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చే సింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న -మిగతా 2 లో

## అన్నికోణాల్లో దర్యాప్తు సాగుతోంది

- ఎర్రకోట వద్ద జరిగిన పేలుగు ఘటన
- కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి



2 లో



## ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు


- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు

న్యూఢిల్లీ నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. -మిగతా 2 లో

## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు

### పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు
- 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో
- ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు
- పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది
- డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ



హైదరాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ -మిగతా 2 లో



# మెడికల్ షాపుల్లో జీఎస్టీ దందా

- "జీఎస్టీ తగ్గింపులు కేవలం కాగితాలపైనే"
- జీరో జీఎస్టీ మందులపై కూడా వసూలు.. వినియోగదారులపై అధిక భారం
- " నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రత్యేక కథనం"

### మెడికల్ షాపుల్లో పాత జీఎస్టీ నే అమలు..?



హైదరాబాద్,నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్) దేవుడు వరం ఇచ్చినా పూజారి కరుణించనట్లుగా మెడిసిన్ బిల్లులపై జీఎస్టీ పరిస్థితి మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారం తగ్గించే లక్ష్యంతో మందులపై జీఎస్టీని తగ్గించినా, తెలంగాణలో ఆశించిన ప్రయోజనం అందడం లేదు. మెడికల్ రిటైల్ ఏజెన్సీలు, మెడికల్ షాపులు మాత్రం పాత రేట్ల ప్రకారమే జీఎస్టీ వసూలు చేస్తున్నాయనే వినియోగదారుల ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేంద్రం ఇటీవల జీఎస్టీ రేట్లలో మార్పులు చేసింది. -మిగతా 2 లో






## వరంగల్ మినహా.. రాష్ట్ర మంతా

# ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడులు

### ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకున్నా.... ఫైల్ ముందుకు కదలదు

- సిబ్బంది సాంకేతిక కారణాలు చెబుతూ తిరిగి పంపుతారు
- అదే దళారి ద్వారా వెళ్లితే... నిమిషాల్లో పని పూర్తవుతుంది
- కనీసం 1000 రూపాయల నుంచి ప్రారంభమయ్యే దళారి ఛార్జీలు
- డబ్బు పంచుకోవడం ఉద్యోగులకు, తర్వాత 'పైకి' పంపడం
- వరంగల్ రేంజ్‌లో దాడులు జరగకపోవడానికి నిజమైన కారణం ఏమిటి? ఎవరు రక్షిస్తున్నారు?
- ఎవరి ప్రభావం లేందే ఆ ప్రాంతం దాటించబడింది?
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ( సబ్ ఎడిటర్ అలేటి నవీన్ )

2 లో






# అందె శ్రీ అస్తమయం.

(మొదటి తరువాయి)

ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం



అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అన్ని కోణాల్లో దర్యాప్తు సాగుతోంది

### ఎర్రకోట వద్ద జరిగిన పేలుగు ఘటన
### కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,**నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)

ఎర్రకోట సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన భారీ పేలుడు ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వేగంగా స్పందించారు. ఈ ఘటనపై అన్ని కోణాల నుంచి దర్యాప్తు జరుపనున్నట్టు చెప్పారు. 'సాయంత్రం 7 గంటలకు పేలుడు జరిగింది. ఎర్రకోట సమీపంలోని సుభాష్ మార్గ్ ట్రాఫిక్స్ సిగ్నల్ వద్ద కారులో పేలుడు సంభవించింది. ఈ పేలుడులో పలువురు పాదచారులు గాయపడగా, కొన్ని వాహనాలు దెబ్బతిన్నాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం పలువురు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు జరిగిన 10 నిమిషాల్లోనే ఢిల్లీ క్రైం బ్రాంచ్, ఢిల్లీ స్పెషల్ బ్రాంచ్ పోలీసు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ టీమ్‌లు, ఎఫ్ఎస్ఎల్ టీమ్‌లు




కూలంకషంగా దర్యాప్తు జరుపుతున్నాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలు పరిశీలించాలని ఆదేశాలిచ్చాం. ఢిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌చార్జితో మాట్లాడాను. వారిరువురూ ఘటనా స్థలి వద్ద ఉన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర విచారణ జరుపుతాం. ఆ వివారాలను పబ్లిక్‌కు తెలియజేస్తాం. ఆసుపత్రికి స్వయంగా వెళ్లి క్షతగాత్రుల పరిస్థితిని తెలుసుకుంటాను' అని అమిత్‌షా తెలిపారు. దిల్లీలోని ఎర్రకోట సమీపంలో పేలుడు ఘటన పై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఈ ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించాలని ఆదేశించాం. దిల్లీ సీపీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌ఛార్జ్‌తో మాట్లాడాను. వారు ప్రస్తుతం ఘటనా స్థలంలో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తాం. వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతాం అని అమిత్ షా తెలిపారు. అంతకుముందు ఈ ఘటనపై అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను ఆయనకు కమిషనర్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను కేంద్ర హోంమంత్రి ఆరా తీస్తున్నారు.

# వరంగల్ మినహా.. రాష్ట్ర మంతా ఆర్టీఏ ఆఫీసులపై ఏసీబీ దాడులు

- సిబ్బంది సాంకేతిక కారణాలు చెబుతూ తిరిగి పంపుతారు
- అదే దళారి ద్వారా వెళ్లితే... నిమిషాల్లో పని పూర్తవుతుంది
- కనీసం 1000 రూపాయల నుంచి ప్రారంభమయ్యే దళారి ఛార్జీలు
-డబ్బు పంచుకోవడం ఉద్యోగులకు, తర్వాత 'పైకి' పంపడం
- వరంగల్ రేంజ్‌లో దాడులు జరగకపోవడానికి నిజమైన కారణం ఏమిటి? ఎవరు రక్షిస్తున్నారు?
- ఎవరి ప్రభావం లేందే ఆ ప్రాంతం దాటించబడింది?
- "నీలగిరి ఎక్స్ ప్రెస్" స్పెషల్ ఇన్వెస్టిగేషన్ ( సబ్ ఎడిటర్ అలేటి నవీన్ )



హైదరాబాద్ నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్

తిలా పాపం తలా పిడికెడు అనే నానుడి వరంగల్ పరిధిలోని రవాణా శాఖ కార్యాలయం (ఆర్టీఏ) వ్యవహారాలను చూస్తే అక్షర సత్యమని స్పష్టమవుతోంది. అవినీతికి అడ్డాగా మారాయనే ఆరోపణలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్టీఏ కార్యాలయాలు, తనిఖీ కేంద్రాలపై ఇటీవల ఆయా విభాగాల అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో కొందరు ఉద్యోగులు, పలువురు దళారులను అదుపులోకి తీసుకుని, భారీ మొత్తంలో నగదును స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, వరంగల్ రేంజ్లో మాత్రం ఎక్కడా దాడులు జరగకపోవడమే. దీనికి కారణం రేంజ్లో పనిచేస్తూ వసూళ్ల రాజుగా పేరు తెచ్చుకున్న ఓ అధికారి నడిపిస్తున్న మంత్రాంగమే అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అవినీతికి అలవాటు పడి అడ్డగోలుగా డబ్బు వసూలు చేస్తున్న కొందరు ఆర్టీఏ ఉద్యోగుల నుంచి ఆ అధికారి ప్రతినెలా ఠంచనుగా వాటాలు తీసుకుంటూ చూసీచూడనట్టుగా వదిలేస్తున్నారని ఆర్టీఏ వర్గాలే చెబుతున్నాయి.

**– దళారుల లేకుండా..?**

ఆర్టీఏ కార్యాలయాల్లో వేళ్లూనుకుపోయిన



అవినీతికి అడ్డుకట్ట వేయడానికి లెర్నింగ్, డ్రైవింగ్ అనుమతులు, ఎటువంటి అభ్యంతరం లేని ధృవపత్రాలు వంటి దాదాపు 56 సేవలను ఆన్లైన్లో అందుబాటులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ, ఇప్పటికీ దళారి లేనిదే ఏ ఆర్టీఏ కార్యాలయంలోనూ పనులు జరగడం లేదనేది వాస్తవం. కొత్త వాహనం కొనుక్కుని రిజిస్ట్రేషన్ కోసం ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకుని వెళ్లినా, ఆశకు మరిగిన సిబ్బంది వారికి చుక్కలు చూపిస్తున్నారు. అదే దళారి ద్వారా వెళితే నిమిషాల్లో పని చేసి పెడుతున్నారు. పనిని బట్టి వచ్చిన వారి నుంచి కనీసం వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్న దళారులు, తమ కమీషన్ ను ఉంచుకొని మిగతా డబ్బును ఆర్టీఏ ఉద్యోగులకు ఇస్తున్నారు. ప్రతి రోజూ సాయంత్రం కార్యాలయ సమయం ముగియగానే, ఉద్యోగులు, దళారులు ముందుగా నిర్ణయించుకున్న చోట కలుసుకుని ఈ డబ్బును పంచుకుంటున్నారు.

**– ఉమ్మడి వరంగల్కు నో**

రాష్ట్రం మొత్తం మీద దాడులు జరిగినా, ఏసీబీ వరంగల్ రేంజ్ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు ఆర్టీఏ కార్యాలయాలపై మాత్రం దాడులు జరగకపోవడం గమనార్హం. కొంతకాలం క్రితం మహబూబాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో పని చేస్తున్న ఓ వాహన తనిఖీ అధికారిని లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు తప్ప, కార్యాలయాల్లో సాగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయలేదు. వరంగల్ ఆర్టీఏ కార్యాలయంలో దళారిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి చెప్పిన ప్రకారం, ప్రతి రోజూ కనీసం రెండు లక్షల రూపాయలు ప్రజల నుంచి వసూలు అవుతాయి. ఇలా అడ్డగోలుగా పై సంపాదనలు చేస్తున్న ఆర్టీఏ ఉద్యోగుల నుంచి సదరు వసూళ్ల రాజు వాటాలు తీసుకుంటున్నట్లు సమాచారం. అందుకే రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరిగినా ఒక్క వరంగల్ రేంజ్లో మాత్రం జరగలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి తరువాయి)

మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి. లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

(మొదటి తరువాయి)

ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం దిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయఅని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. దిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# స్పీకర్ పై ధిక్కరణ పిటిషన్

(మొదటి తరువాయి)

సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# మెడికల్ షాపుల్లో జీఎస్టీ దందా

(మొదటి తరువాయి)





ఇందులో భాగంగా 33 రకాల మందులపై జీఎస్టీని 12% నుంచి సున్నాకు తగ్గించింది. అదేవిధంగా క్యాన్సర్, అరుదైన వ్యాధులు మరియు ఇతర తీవ్రమైన దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించబడే ప్రత్యేక మందులపై ఉన్న 5% జీఎస్టీని పూర్తిగా రద్దు చేసింది. దీని వల్ల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి ఖర్చు తగ్గుతుందని అందరూ భావించారు. అయితే వాస్తవం విభిన్నంగా ఉంది. రాష్ట్రంలోని అనేక మెడికల్ షాపులు వినియోగదారులు తెలియకపోవడాన్ని ఉపయోగించుకుని జీరో జీఎస్టీ ఉన్న మందులపైనా 5% జీఎస్టీ వసూలు చేస్తున్నాయి. ఈ అంశంపై జీఎస్టీ అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నప్పటికీ, కఠిన చర్యలు మాత్రం కనిపించడం లేదు.అంతేకాదు ఆసుపత్రుల్లో అత్యవసర సమయాల్లో వినియోగించే మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నోస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్లు, టెస్ట్ స్ట్రిప్లపై ఉన్న 12% జీఎస్టీని కేంద్రం 5%కు తగ్గించినప్పటికీ ఆ ప్రయోజనం రోగులకు అందడం లేదు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఒక రోజు ఐసీయూలో ఉంటే కనీసం 30,000 నుంచి ?50,000 వరకు వసూలు చేస్తున్నా, జీఎస్టీ తగ్గింపుతో బిల్లుల్లో మార్పు లేదు. మరోవైపు జీఎస్టీ అధికారులు, కమర్షియల్ టాక్స్ అధికారులతో కలిసి కొన్ని మెడికల్ ఏజెన్సీలు కుమ్మక్కై పనిచేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో నిజమైన ప్రయోజనం వినియోగదారుల వరకు చేరడం లేదు. ప్రభుత్వాలు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, తనిఖీలు పెంచి, సరైన జీఎస్టీ అమలుకు పర్యవేక్షణను బలోపేతం చేయాలని ప్రజల అభిప్రాయం.

# బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన

## కేంద్రంపై తీవ్ర ఆగ్రహం



**మహబూబాబాద్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):** బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి మోకాళ్లపై నిరసన చేపట్టారు. "బీసీలకు నిజమైన ద్రోహి బీజేపీయే" అంటూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీర్మానించి కేంద్రానికి పంపినా, బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్ 9లో చేర్చకుండా తెలంగాణ బీసీ సమాజాన్ని ద్రోహం చేస్తోందన్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, తెలంగాణ బీజేపీ నేతలుకేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలుసమాజం ముందు నాటకాలు ఆడుతూ బీసీలకు కపట ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు రిజర్వేషన్ల అంశంపై మోడీ వద్ద మాట్లాడని ప్రజాప్రతినిధులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలు "దున్నపోతు మీద వర్షం" పడ్డట్టే బీసీలపై ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీసీలకు మద్దతుగా తెలంగాణ బీజేపీ నేతలు రాజీనామా చేసే వరకు పోరాటం ఆగదని, 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రేషపల్లి నవీన్, మేక వీరన్న, జలగం ప్రవీణ్, నక్క నాగార్జున, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, నిదిగొండ సత్యం, తోట రమేష్, మేక వెంకటేష్, రాజు, యాకయ్య, వద్ది చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టవర్ సర్కిల్ స్నేహబంధానికి కార్తీక వనభోజనాల శోభ





**కరీంనగర్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ టవర్ సర్కిల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆత్మీయ సమ్మేళనం, వనభోజనాలు ఉత్సాహభరితంగా, ఆహ్లాదకరంగా నిర్వహించారు. స్నేహితుల కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం, సుదీర్ఘ స్నేహబంధానికి మరో మధుర అధ్యాయంగా నిలిచింది.ఇప్పటికే 21 సంవత్సరాలుగా టవర్ సర్కిల్‌లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నామని నిర్వాహకులు గుర్తుచేశారు. ఈ సందర్భంగా చాలా రోజుల తర్వాత మిత్రులు ఒకరినొకరు కలుసుకోవడం, కుటుంబాలతో కలిసి గడపడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. చిన్నాపెద్దలందరికీ ప్రత్యేక గేములు నిర్వహించి, ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు.వనభోజనాల అనంతరం భగవంతుని ప్రార్థిస్తూప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం, స్నేహబంధాన్ని మరింత బలపరిచింది.

## తెలంగాణ సాహితీ శిఖరం అందెశ్రీ కన్నుమూతపై వలస సుభాష్ చంద్రబోస్ సంతాపం



**హుస్నాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ ప్రముఖ రచయిత, ప్రజాకవి అందెశ్రీ గారి మరణం రాష్ట్రానికి తీరని లోటు అని ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. కోహెడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ ఉద్యమంలో తన అక్షరాన్ని ఇంధనంగా మార్చిన యోధుడని, "జయ జయహే తెలంగాణ" గీతం ద్వారా ప్రజల గుండెల్లో నిలిచిపోయిన మహానుభావుడని కొనియాడారు.ఆయన రచనలు ప్రజలకు అర్థమయ్యేలా ఉండేవని, ఆశు వు కవిత్వంలో దిట్టగా నిలిచారని, డాక్టరేట్‌తో పాటు అనేక పురస్కారాలు అందుకున్నారని గుర్తుచేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల పురస్కారం ప్రకటించిందని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారం చేయాలని స్పష్టం చేశారు.సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనాజాతో కలిసి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, భూ భారతి నమోదు, వితంతు పెన్షన్, కుటుంబ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సంబంధిత అధికారులకు తక్షణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరీక్ష ఫీజు భారం మోసిన బండి సంజయ్

## 1,118 మంది విద్యార్థులకు చేయూత



**హుస్నాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 1,118 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.1,41,025 మొత్తాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన వేతనంలోనుంచి చెల్లించారు. "మోదీ గిఫ్ట్" పేరుతో ఈ సహాయాన్ని అందించినట్లు బీజేపీ నేతలు తెలిపారు ఈ మేరకు బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు గంగిడి మోహన్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, ఇతర నేతల సమక్షంలో చెక్కును జిల్లా కలెక్టర్ హైమావతికి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని వారు పేర్కొన్నారు.బండి సంజయ్ సేవను కొనియాడుతూ, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.


# నాణ్యమైన విత్తనం - రైతుకు నేస్తం




**పెద్దపల్లి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో "నాణ్యమైన విత్తనం - రైతుకు నేస్తం " కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించబడింది. గత ఖరీఫ్ సీజన్‌లో అందించిన నూతన వరి వంగడాలను సాగు చేసిన రైతుల పొలాలను కూనారం వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీ గన్నమనేని తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రంలో రైతులకు స్వయంగా వరి విత్తనోత్పత్తి, నాణ్యమైన విత్తనం ఎంపిక, చీడపీడల నివారణపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి అలివేణి, ఏఈఓ ప్రశాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# సాహితీ శిఖరం నేలకొరిగింది

**- డాక్టర్ వంశీకృష్ణ**






**అమ్రాబాద్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర సాహితీ శిఖరం, ఉద్యమ కవి, ప్రజాకవి అందెశ్రీ గారి మరణం రాష్ట్రానికి తీరని లోటుగా నిలుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆకస్మిక మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు.తెలంగాణ సాహితీ లోకంలో ఒక మహానుభావుడిని కోల్పోయామని, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కవిగా అందెశ్రీ గారు గుర్తింపు పొందారని వంశీకృష్ణ తెలిపారు. "జయ జయహే తెలంగాణ" పాట ద్వారా రాష్ట్ర చరిత్రను, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని బలోపేతం చేసిన ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని గుర్తుచేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులకు త్వరిత పరిష్కారం

### రైతులకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు



**మంచిర్యాల, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, రాజస్వ అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఇక వరి ధాన్యం కొనుగోలు కోసం రైతుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ నం. 6303928682 ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో 1967, 1800 4250 0333 నెంబర్లు అందుబాటులో ఉన్నాయి. గ్రేడ్ ఏ రకానికి 2,389, సాధారణ రకానికి 2,369 మద్దతు ధర, సన్నరకం వడ్లకు అదనంగా 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

# పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం



**అల్విన్ కాలనీ, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)** అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మొగులమ్మ కాలనీలోని సీబీసీ ప్రార్థన మందిరంలో పాస్టర్ శామ్యుల్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, పాస్టర్లు ఒకే వేదికపై కలవడం ఆనందదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రేవ. ఇస్రాయిల్, సత్యరాజు, దేవదాసు, జాన్ పాల్, బిషప్ దేవానందం, స్టీవెన్, జైరాజు, ఆర్‌పి దాస్, మహేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన చోల్లేటి భాస్కరాచారి, ఎల్ భాషా నాయక్ లకు సన్మానం

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం.



**దేవరకొండ నవంబర్ 10.(నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ పట్టణంలోని స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో డాక్టరేట్ పొందినటువంటి సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి,గత 40 సంవత్సరాలనుండి వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించినందుకు గాను అదేవిదంగా ఎల్.బాషా చౌహన్ నాయక్ ,గత 25 సంవత్సరాలనుండి తన సేవలను అందించినందుకు అరుదైన గౌరవం దేవరకొండ వాసులకు దక్కడం గర్వకారణమనిబీసీ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయి వ్యతిరేక సమావేశాన్ని విజయవంతం చేయాలి



**జగతగిరిగుట్ట,నవంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న అఖిలపక్షాల, బస్తి కమిటీల గంజాయి వ్యతిరేక సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ పిలుపునిచ్చారు. జగతగిరిగుట్ట గుట్ట ఇన్స్పెక్టర్ వెంకటేష్, కార్పొరేటర్ జగన్, కాంగ్రెస్ నాయకులు సాయి పంతులు, మైసమ్మ నగర్, శ్రీనివాస్ నగర్, లెనిన్ నగర్, మక్దుమ్ నగర్ బస్తి పెద్దలకు ఆహ్వాన పత్రికలు అందజేసి సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి శుభపరిణామమని, అందరూ పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, ఏఐటీయూసీ అధ్యక్షులు హరినాథ్, ప్రజానాట్యమండలి బాబు, పార్టీ నాయకులు వెంకటేష్, జంబూ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**నేరాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక**



**బాలానగర్,నవంబర్ 10(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, బాలానగర్ డివిజన్ పరిధిలోని 20 మంది యాక్టీవ్ రౌడీ షీటర్లకు బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇటీవల జగద్గిరిగుట్టలో జరిగిన హత్య నేపథ్యంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. సమావేశంలో డీసీపీ కోటి రెడ్డి రౌడీ షీటర్లను హెచ్చరిస్తూ, సత్ప్రవర్తన పాటించకపోతే నగర బహిష్కరణ, పీడీ యాక్ట్, బైండోవర్, బెయిల్ రద్దు వంటి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. నేరాలకు దూరంగా ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉండే అవకాశం ఉందని, సమాజంలో గౌరవం పెరుగుతుందని సూచించారు. ప్రతి రౌడీ షీటర్ సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని, బయట ప్రాంతాలకు వెళ్లే ముందు అధికారుల అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. అనుమానాస్పద కదలికలపై వెంటనే బైండోవర్ చేస్తామని హెచ్చరించారు. 20 మంది రౌడీ షీటర్లు బాండ్ పేపర్‌పై నేరాలకు దూరంగా ఉంటామని లిఖితపూర్వక హామీ ఇచ్చి, రూ.2 లక్షల సొంతపూచి కత్తుపై విడుదలయ్యారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, జీడిమెట్ల డిఎస్ఐ శ్యామ్ బాబు పాల్గొన్నారు.

# మైసమ్మ అమ్మవారి సన్నిధిలో శ్రీనివాస్ గౌడ్



**కడ్తాల్, నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ జాతర చివరిరోజు సందర్భంగా సోమవారం పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు. ఆలయంలో అయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు హీరా సింగ్ నాయక్, మాజీ వార్డు సభ్యులు తులసిరామ్ నాయక్, శివరాం, అమర్ సింగ్, నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన అనిత రెడ్డి



**మహేశ్వరం, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దమ్మ తండాలో రెస్ట్ సెల్ అధ్యక్షుడు నరసింహ నాయక్ నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనిత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుల యాదయ్య, పెద్దమ్మ తండా మాజీ సర్పంచ్ విట్టల్ నాయక్, చిన్న తుప్పర గ్రామ మాజీ సర్పంచ్ పోలేపల్లి శ్రీనివాస్, శాఖ అధ్యక్షుడు ఆదిల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి చంద్రయ్య, సతీష్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు



**కరీంనగర్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ మరియు టి-సాట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు స్థానిక ప్రభుత్వ పురాతన పాఠశాల (జి హెచ్ ఎస్ ఓల్డ్)లో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండల స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన విద్యార్థులు వ్యాసరచన, బాలవక్త, ప్రశ్నోత్తర పరీక్షలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలను ప్రారంభించిన జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి శ్రీ భగవంతయ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని, ప్రతి సంవత్సరం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లోని సామర్థ్యాన్ని వెలికితీయడమే ఈ పోటీల లక్ష్యమని జిల్లా అధ్యక్షులు శ్రీ ఎన్. సుదర్శనం తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు మేలు చేస్తాయని జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. వ్యాసరచన పోటీలో బి. అక్షిత (జంగపల్లి) ప్రథమ స్థానం, బి. పూజిత (మొగ్దుంపూర్) ద్వితీయ స్థానం, ఎం.డి. అజ్వనాజ్ (చెల్పూర్) తృతీయ స్థానం సాధించారు. బాలవక్త విభాగంలో డి. లక్ష్మీ శ్లోక (ఆసిఫ్ నగర్) ప్రథమ స్థానం, కె. గణేష్ (చల్పూర్) ద్వితీయ స్థానం, ఫౌజియా నిషాత్ (నగునూరు) తృతీయ స్థానం పొందారు. ప్రశ్నోత్తర పరీక్షలో ఆర్నకొండ పాఠశాల విద్యార్థి సి. హెచ్. శ్రీ హర్షిత్ జోనల్ స్థాయికి ఎంపికయ్యాడు. సమూహ ప్రశ్నోత్తర పోటీలో కె. సుశాంత్, అజ్వ, ఎం. అన్వేష్, ఎస్. హరిప్రియ సమూహం ప్రథమ స్థానం, జి. సాయి వర్షిత్, సి. హెచ్. శ్రీ హర్షిత్ కుమార్, జి. పవన్ కుమార్, జి. సంజన సమూహం ద్వితీయ స్థానం సాధించారు. బహుమతి ప్రధానోత్సవంలో సమగ్ర శిక్ష అకాడమిక్ సమన్వయకర్త శ్రీ కర్ర అశోక్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి పోటీల ద్వారా ప్రేరణ పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకునూరు ప్రధానోపాధ్యాయులు బి. రామస్వామి చక్కటి ప్రేరణాత్మక తరగతి నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం కోశాధికారి అనురాధ, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మోహన్, శ్రీనివాస్, దీక్షితులు లక్ష్మణరావు, అంజారెడ్డి, మండల విద్యాధికారులు రామయ్య, బి. శ్రీనివాస్, మోహన్, శోభారాణి, హేమలత, వాసవి, రంగనాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా గాజుల రవీందర్, మంజూరలి, ఠాకూర్, పవన్, అమర్ వ్యవహరించారు. కార్యక్రమ నిర్వహణలో ప్రధానోపాధ్యాయురాలు వసుంధర, లింగారెడ్డి తదితరులు పూర్తి సహకారం అందించారు.


# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కడ్తాల్, నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల మహిళా సమాఖ్య ద్వారా రైతు వేదిక కడ్తాల్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కుమారీ ప్రారంభించారు. ఏ గ్రేడ్ వరి ధాన్యాన్ని క్వింటాల్ కు రూ.2389, బి గ్రేడ్ వరి ధాన్యాన్ని క్వింటాల్ కు రూ. 2369, మరియు సన్నలకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తేమ శతం 17 లోపు ఉండాలని, 1) భూమి పాస్ బుక్ జీరాక్స్ కాపీ, 2) ఆధార్ కార్డు జీరాక్స్ కాపీ, 3) బ్యాంకు పాస్ పుస్తకం జీరాక్స్ కాపీ, 4) ఆధార్ కార్డుకు పోన్ నెంబర్ అనుసంధానం ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా అనుసంధానం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారీ, ఉప అధ్యక్షురాలు సుజాత, ఎమ్మాస్ ఒబిలు, గ్రామ సంఘం ఓబిలు, మండల సమాఖ్య ఎపిఎం రాములు, సిసిలు శ్రీలత, ధనలక్ష్మి, హైమావతి, నర్సింహ అకౌంటెంట్ విజేందర్, విఓఏలు శైలజ, వనిత, లావణ్య జంగయ్య ఛత్రు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తా

**- పోలు వెంకట రాజ్ కుమార్**



**ఎలిగేడు, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి, కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పోలు వెంకట రాజ్ కుమార్ తెలిపారు. సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమై, రాబోయే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. వయస్సు, స్టాండింగ్ నిబంధనలకతీతంగా రూ.15 లక్షల డెత్ బెనిఫిట్, ఆరోగ్య భీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, శిక్షణ శిబిరాలు, హైకోర్టు ఆవరణలో శాశ్వత భవన నిర్మాణం వంటి అంశాలపై కృషి చేస్తానని రాజ్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, జి. మోహన్ రెడ్డి, మాడూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, పడాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, వడ్లకొండ రవికిరణ్, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మైసిగండి మైసమ్మ ఉత్సవాలు



**కడ్తాల్, నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్ పర్సన్ సిరోలి పంతు, ఈఓ శ్నేహలత, తహశీల్దార్ జ్యోతి, శ్రీరాములు, అమృ నాయక్, పాండు నాయక్, జావర్ లాల్, లింగప్ప, భాస్కర్, అరుణ్, ఉప ప్రధాన అర్చకులు యాదగిరి, పూజారులు అమూల్యపాటి, సంతోష్ శర్మ, వెంకటరమణ, బిచ్యా నాయక్, శ్రీరాములు, ఆలయ సిబ్బంది కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, శ్రవణ్, వెంకటేష్, రవి, భక్తులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-ఎస్పీ శరత్ చంద్ర పవర్**



**నల్లగొండ ,నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నల్లగొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ అనే విష సంస్కృతి విద్యాసంస్థల్లో చోటు చేసుకోరాదని ర్యాగింగ్ కు పాల్పడిన విద్యార్థులపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చని ర్యాగింగ్ అనేది శారీరక, మానసిక అవమానం, బెదిరింపు, దౌర్జన్యం ు ఇవన్నీ నేరం కిందకే వర్తిస్తాయి అని అవగాహన కల్పించారు సరదా కోసం చేసే ర్యాగింగ్ జీవితాలను నాశనం చేస్తుందని కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ నిరంతరం సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి అని ఆదేశించారు ర్యాగింగ్ సంఘటనలు గమనించినా తక్షణమే పోలీసులను లేదా డయల్ 100ని సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కె.శివరాం రెడ్డి, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై సైదులు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో ఘనంగా అమరవాది లక్ష్మీనారయణ జన్మదిన వేడుకలు







**ఎల్బీనగర్, నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు & తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ అమరావది. లక్ష్మీనారాయణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం కర్మన్ ఘాట్ శ్రీ లక్ష్మీ కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ప్రముఖులు పాల్గొని శాలువలు పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్సీ బుగ్గారం దయానంద్ గుప్తా, మాజీ ఎమ్మెల్యే బిజ్జాల గణేష్ గుప్తా, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు ఇరుకుల రామకృష్ణ గుప్తా, రేణిగుంట్ల గణేష్ గుప్తా, ఆగీరు వెంకటేష్ గుప్తా, చింతల రవి గుప్తా, ఊరే లక్ష్మణ్ గుప్తా, పసునూరి శ్రీనివాస్ గుప్తా, మల్లికార్జున్ గుప్త, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, రాష్ట్ర కార్యదర్శి అర్దం లక్ష్మయ్య, రాష్ట్ర ఆ ఓ ప అధ్యక్షులు మలిపెద్ది శంకర్



,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సురేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బిల్ల కంటి కిరణ్ కుమార్ గుప్తా, కోశాధికారి వనపర్తి బద్రి , రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాసవి సేవా అధ్యక్షుడు బచ్చు మహేష్ గుప్తా, కొత్త రవికుమార్ ,రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారి విజయలక్ష్మి, బాలాపూర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు గుప్తా, సరూర్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పద్మ రామగుప్త, హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నీలా మధుసూదన్ గుప్త, రంగారెడ్డి జిల్లా విద్యా కమిటీ చైర్మన్ నాగ బండి నగేష్, యువజన సెక్రెటరీ చీకటిమల్ల లోకేష్ గుప్తా, రంగారెడ్డి జిల్లా ఈస్ట్ జోన్ కన్వీనర్ కుంచారపు రాజగుప్త, సరూర్నగర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కుంచారపు రమేష్ గుప్తా, సేవాదళ్ కోశాధికారి బాల శ్యామ్ గుప్తా, వాసవి సేవా జనరల్ సెక్రెటరీ రత్నకుమార్ గుప్తా తో పాటు పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు తదితరులు అమరావది. లక్ష్మీనారాయణ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయికి ఎలిగేడు విద్యార్థుల ఎంపిక





**ఎలిగేడు, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
టి సాట్ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీలో "సోషల్ మీడియా ౧ లాభాలు, నష్టాలు" అనే అంశంపై ఎలిగేడు ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎన్ విజ్ఞత ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది.అదే విధంగా, గ్రూప్ క్విజ్ పోటీలో పదవ తరగతి విద్యార్థి బి. వెంకట తేజ మరియు అతని బృందం మొదటి స్థానం సాధించారువిద్యార్థుల విజయాన్ని ప్రధానోపాధ్యాయులు గంగ్ర దేవేందర్ రావు, గైడ్ టీచర్ గంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలోనూ గెలుపొందాలని ఆశీర్వదించారు.

## సీజేపై దాడికి నిరసనగా నవంబర్ 17న 'ఛలో ఢిల్లీ'



**మహేశ్వరం, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి దళితుల ఆత్మగౌరవాన్ని, రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని దెబ్బతీసిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్వరం మండల కల్వకోల్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "గవాయ్ దళితుడని వ్యవస్థలు మౌనం వహించాయి. అదే స్థానంలో ఉన్నత వర్గానికి చెందిన న్యాయమూర్తి ఉంటే చర్యలు తీసుకునేవారు" అని అన్నారు.కులవివక్షతను గట్టిగా ఎదుర్కొనేందుకు నవంబర్ 17న మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 'ఛలో ఢిల్లీ' నిర్వహిస్తున్నామని, దళితులు, పీడిత వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. "రాజ్యాంగ రక్షణ కోసం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత కోసం, దళితులపై దాడులకు నిరసనగా ఢిల్లీలో దేశానికి సంకేతం ఇవ్వాలి" అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ, మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, నాయకులు బక్కని అశోక్, అనిల్, జోగు నాగభూషణం, కల్లేపల్లి బాలరాజు, సుమన్, సిద్ధులు, వరుణ్, ఎర్ర నవీన్, సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నగరదుబ్బ తండా వద్ద పత్తి ట్రాక్టర్ బోల్తా

**-ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తవక్లాపూర్ రాహదారి కోత.**



**దేవరకొండ నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**



నల్లగొండ జిల్లా డిండి మండలం పరిధిలో తవక్లాపూర్ నుండి డిండి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన మొంథా తుపాను కారణంగా నగరదుబ్బ తండా వద్ద రోడ్డు బారికోత కు గురైంది.నిత్యం అవసరాలకోసం ప్రజలు మండల కేంద్రానికి వెళుతుంటారు.ఈ రహదారి కోత వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.సోమవారం పత్తిలోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి నగర దుబ్బతండ సమీపాన బొల్తా పడింది.ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకొని రోడ్డు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతం

**వెల్దండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండలంలోని బర్కత్‌పల్లి, అంకమోనికుంట గ్రామాల్లో సోమవారం పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్, సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు మొగులయ్య, సాయిబాబా, బాలు, విజేందర్ పాల్గొన్నారు. రైతులు వెంకటయ్య, ప్రకాష్, మధు తదితరులు టీకా కార్యక్రమానికి సహకరించారు.

# వై ఆర్ జీ కేర్ లింకు వర్క్ స్కీం సమస్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు

**దేవరకొండ నవంబర్ 10. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా, డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ సంస్థ వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు .ముందుగా జోనల్ సూపర్వైజర్ బాలజ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని అంటించుకుంటేనే వ్యాపించే వ్యాధి అని మాట్లాడడం జరిగింది. ఈ వ్యాధి హెచ్ఐవి వచ్చిన వారితో కలిసి జీవించడం వల్ల కానీ వారితో షేక్ అండ్ ఇవ్వడం వల్ల కానీ, వారు వాడిన మరుగుదొడ్లు ఇతరులు వాడటం ద్వారా కానీ, వారిని కుట్టిన దోమలు ఇతరులను కుట్టడం ద్వారా గాని ఈ వ్యాధి వ్యాపించదు అని తెలియజేయడం జరిగింది. కావున 18-50




వయసులోపు వారు తప్పనిసరిగా ఆరు నెలలకు ఒకసారి హెచ్ఐవి పరీక్షలు చేయించుకుని, వారి యొక్క స్థితిని తెలుసుకొని, ఆరోగ్యంగా జీవించాలని చెప్పడం జరిగింది. ముఖ్యంగా ఆరోగ్యంగా జీవించాలనిహెచ్ఐవి నాలుగు విధాలుగా వ్యాపిస్తుందని అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా గాని, కలుషిత సూదులు, సిరంజిల ద్వారా గాని, కలుషిత రక్త మార్పిడి ద్వారా గాని, హెచ్ఐవి సోకి గర్భవతి అయిన తల్లి నుండి బిడ్డకు వ్యాపించే అవకాశం ఉందని తెలియజేశారు. హెచ్ఐవి వ్యాధి అనేది ముఖ్యంగా ఒక్క రక్త పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ అవుతుందని తెలియజేయడం జరిగింది. ఈ వ్యాధి హెచ్ఐవి సోకిన వారి రక్తం ఇతరుల రక్తంతో కలిసినప్పుడు మాత్రమే వ్యాపిస్తుంది. అని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ హిమవర్షలు, గ్రామ ఏఎన్ఎం చంద్రకళ ,ఆశా కార్యకర్త వెంకటమ్మ, లింకు వర్కర్ రజిత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతను ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత గా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ :ఇలా త్రిపాఠి

**నల్లగొండ,నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, దీనివల్ల మనుషుల ప్రాణాలు పోయి కుటుంబాలు వీధిన పడుతున్నాయి ,రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మానవ తప్పిదాల వల్ల రొడ్డు ప్రామాదాలు జరగకుండా చూడాలి, ఇందుకు వివిధ శాఖలు సమన్వయంతో వ్యక్తిగత శ్రద్ధ వహించి పని చేయాలి. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను గుర్తించి ఇకపై అక్కడ ప్రమాదాలు సంభవించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. ప్రత్యేకించి పోలీస్ శాఖ గుర్తించిన బ్లాక్ స్పాట్లు, సూచించిన ప్రదేశాలలో ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి ,నేషనల్ హైవే ,అలాగే ఇతర శాఖలు పూర్తి సహకారం అందించి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలి,స్కూల్ బస్సుల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రతి స్కూలు వాహనానికి సైడ్ మిర్రర్లు ఏర్పాటు చేయడమే కాకుండా, బస్సులో సహాయకున్ని తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి ,వారి నుండి ఇండెమినెట్ బాండును తప్పనిసరిగా తీసుకోవాలి, ఆర్టీసీ బస్సుల ద్వారా యాక్సిడెంట్లు జరగకుండా



ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టాలి , ప్రమాదాలను నివారించేందుకు అన్ని వాహనాలకు రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇటీవల వర్షాల వల్ల చిట్యాల అండర్ పాస్ వద్ద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్మావడం జరిగింది, ఈ విషయంపై ఇరిగేషన్,నేషనల్ హై వే, ఆర్ అండ్ బి తదితర శాఖలు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇదే సమస్య ఇనుపాముల వద్ద కూడా గుర్తించడం జరిగిందని పోలీసు అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా దానిపై కూడా తక్షణం స్పందించాలని ఆదేశించారు .మర్రి గూడా బైపాస్ వద్ద రోడ్డుపై గుంతలు పడినందున మొరం వేయించారని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన వివిధ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పోలీసు శాఖ ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు అధికారికంగా తెలియజేయడం జరుగుతున్నదని, వీటన్నిటినిపై తక్షణమే స్పందించి ప్రమాదాలు నివారించాలని,చిట్యాల అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల నాలుగైదు రోజులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, దీనికి శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. సర్వీస్ రోడ్లు లేకుండా పెట్రోల్ బంకులు నిర్వహిస్తున్న వారికి నోటీసులు జారీ చేసి సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ ,వైఎస్ఆర్ చౌరస్తా తదితర చౌరస్తాలలో లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ తో కోరారు.జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, ఆర్ఎమ్ ఆర్టిసి. కె. జానీ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డీఎస్పీ శివరాం రెడ్డి, పోలీస్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## ఈవీఎం గోడౌన్‌ను సమగ్రంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్) గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సోమవారం సందర్శించారు. సాధారణ తనిఖీ ప్రక్రియలో భాగంగా ఆయన పరిశీలన నిర్వహించారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, వేసిన సీల్స్, పోలీసు బందోబస్తు తీరును స్వయంగా గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి నెలా ఈవీఎం గోడౌన్‌ను తప్పనిసరిగా తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ తనిఖీలను కచ్చితంగా అమలు చేస్తున్నామని వివరించారు. తనిఖీ సమయంలో ఈవీఎంల నిల్వ పరిస్థితులు, గోడౌన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, సీల్స్ వివరాలు, భద్రతా ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భనలో కలెక్టర్‌తో పాటు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష ఫీజు భారం భరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**ఎల్కతుర్తి, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎల్కతుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన వేతనంతో చెల్లించారు. "మోదీ గిఫ్ట్" పేరుతో సోమవారం ఈ సహాయాన్ని అందించారు. బీజేపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఈ ఏడాది పరీక్ష ఫీజు పూర్తిగా చెల్లించేందుకు బండి సంజయ్ ముందుకొచ్చారని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల పిల్లలు పరీక్ష ఫీజు విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు చేయూతనిచ్చిన కేంద్ర మంత్రికి బీజేపి ఎల్కతుర్తి మండల తరఫున ధన్యవాదాలు తెలిపారు.


## ప్రజావాణి ఫిర్యాదులపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

### - జిల్లా కలెక్టర్ :ఇలా త్రిపాఠి



**నల్లగొండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో ఆమె ప్రజావాణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లా అధికారులు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉంచవద్దని, ఒకవేళ ఫిర్యాదు పరిష్కారం కానట్లయితే ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.పిర్యాదుపై చర్యలు తీసుకున్నట్లైతే సమాచారాన్ని కలెక్టర్ కార్యాలయ్యనికి తెలియజేయాలని ఆమె కోరారు.ఫిర్యాదుల పరిష్కారంలో జిల్లా కేంద్రం నుండి కింది స్తాయివరకు జాప్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం 94 ఫిర్యాదులు రాగా, అందులో జిల్లా అధికారులకు 31 ఫిర్యాదులు,రెవిన్యూ శాఖకు 63 ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,గృహనిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,ఇన్చార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## కవి అందెశ్రీ మృతి పట్ల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి



**నల్లగొండ నవంబర్ 10( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్ర గీతమైన "జయ జయహే తెలంగాణ" రచయిత, ప్రముఖ కవి అందెశ్రీ గారి అకాల మరణం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ తనకు అత్యంత ఆప్తుడని, ఆయన అకాల మరణం వ్యక్తిగతంగా తాను తీవ్రంగా కలచివేసిందని మంత్రి పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనలో, తెలంగాణ ప్రజల్లో జాతీయ చైతన్యం రగిల్చడంలో అందెశ్రీ గారి కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఆయన సాహిత్య సేవలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ వనానికి, సమాజానికి తీరని లోటుగా పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు తన ధ సానుభూతి తెలిపారు.అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థించారు.

## విగ్నేశ్వర హొండా విజేతలకు బహుమతులు అందజేత




**నల్లగొండ, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విగ్నేశ్వర హొండా షోరూం ఆధ్వర్యంలో దసరా దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రాండ్ లక్కీ డ్రా లో గెలుపొందిన విజేతలకు సోమవారం నల్లగొండ హైదరాబాద్ రోడ్ లోని విగ్నేశ్వర షోరూంలో మేనేజింగ్ డైరెక్టర్ ఏచూరి ధృవకుమార్, శ్రీ హర్ష, హొండా కంపెనీ సేల్స్ ఏరియా ఇన్చార్జ్ మనీష్ లు మొదటి బహుమతి జాన్ పాడు కు చెందిన రూపావత్ శంకర్ కు, రెండో బహుమతి మాడుగుల పల్లి మండలానికి చెందిన వేముల సతీష్, మూడవ బహుమతి చిట్యాల మండలానికి చెందిన బొల్లంపల్లి కృష్ణయ్య, నాలుగవ బహుమతి చండూరుకు చెందిన కల్లెట్ల మాధవి లకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు ఆంజనేయులు, విజయ, సేల్స్ మేనేజర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్



**నాగర్ కర్నూలు,నవంబర్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని కలెక్టరేట్ కార్యాలయంలో, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెడింగ్లో ఉండకుండా అధికారులు వెంటనే పరిష్కరించాలి, నేటి ప్రజావాణికి 51 ఫిర్యాదులు, వచ్చాయని,నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్లో పెట్టొద్దని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్లు పి అమరేందర్, దేవ సహాయం తో కలిసి దరఖాస్తుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు, వివిధ సమస్యలపై సమస్యలపై 51 అర్జీలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మకంతో ఎంతోదూరం నుంచి వ్యయప్రయాసాలకోర్చి వస్తుంటారని ఈ విషయంలో అధికారులు సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా సిద్దంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిష్కరించి దరఖాస్తుదారునికి సమాచారం తెలియపరచాలని జిల్లాఅధికారులను కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం డిప్యూటీ కలెక్టర్లు హర్షవర్ధన్, అశోక్ కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వరిపొలం దగ్ధం



**ఎలిగేడు, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎలిగేడు మండలంలోని నర్సాపురం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మ్యాదరవేణి కొమురమ్మకు చెందిన ఒక ఎకరం 9 గుంటల వరిపొలం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకొని పూర్తిగా దగ్ధమైంది. పొలంలో విద్యుత్ వైర్లు లూసుగా ఉండటంతో గాలికి ఊగుతూ ఒకదానికి ఒకటి తాకి మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా వ్యాపించిన మంటలు పంటను పూర్తిగా కాల్చేశాయి.పంట నాశనమైపోవడంతో తీవ్ర ఆవేదనకు గురైన బాధితురాలు, "జీవనాధారమైన పంట పూర్తిగా కాలిపోయింది" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, విద్యుత్ అధికారులు స్పందించి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని ఆమె వేడుకున్నారు.

# బాలికల పాఠశాలలో నషా ముక్త్ భారత్ కార్యక్రమం



**ఆమనగల్లు, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మండలంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఈరోజు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా హాజరైన సీడీపీవో శాంతిరేఖ, మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబంగా, సమాజపరంగా ఎదురయ్యే అనర్థాలను విద్యార్థినులకు వివరించారు. యువత మత్తు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఆరోగ్యవంతమైన జీవనశైలి అవలంబించాలన్న సందేశాన్ని అందించారు.అదేవిధంగా బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలికలు తమ హక్కులను తెలుసుకుని, భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాంరెడ్డి, కానిస్టేబుల్, ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఆమనగల్లు సెక్టార్ సూపర్వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్లు రజిత, ధనలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమం విద్యార్థినుల్లో చైతన్యం నింపింది.

# 12న జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక



**మహబూబాబాద్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జాతీయ యువజనోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి యువకళాకారుల ఎంపిక నవంబర్ 12న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది. 15 -29 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన యువత పాల్గొనవచ్చు. ఎంపికైనవారిని రాష్ట్ర స్థాయికి, అక్కడ విజేతలను జనవరి 10-12న న్యూఢిల్లీ వేదికగా జరిగే జాతీయ యువజనోత్సవాలకు పంపనున్నారు.జానపద నృత్యం, పాటలు, కథా రచన, పెయింటింగ్, ఉపన్యాసం, కవిత్వం, ఇన్నోవేషన్ ట్రాక్ విభాగాల్లో పోటీలు జరుగుతాయి. భారతీయ సంప్రదాయానికి అనుగుణంగా ఉండే ప్రదర్శనలకు ప్రాధాన్యత ఉంటుంది. ఆసక్తి ఉన్నవారు తమ వివరాలను జిల్లా యువజన శాఖ కార్యాలయం లేదా 9440630681 నంబర్‌కు వాట్సప్ ద్వారా పంపించవచ్చు.

# విద్యార్థుల మానసిక వికాసానికి క్రీడలు అవసరం





**మహబూబాబాద్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని టౌన్ సీఐ కట్ల మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "సెల్‌ఫోన్ ప్రభావంతో విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. క్రీడల పట్ల ఆసక్తి తగ్గిపోవడం వల్ల మానసిక ఎదుగుదలపై ప్రభావం పడుతోంది" అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు చిర్రా ఏకాంతం గౌడ్ మాట్లాడుతూ, "క్రీడల ద్వారా విద్యార్థుల మధ్య పరస్పర సంబంధాలు మెరుగవుతున్నాయి. వారిలో క్రీడా స్ఫూర్తి పెరుగుతోంది. పాఠశాలలపై ఉన్న అపోహలు తొలగించడంలో ఈ క్రీడలు దోహదపడుతున్నాయి" అని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే క్రీడోత్సవాలు నిర్వహిస్తామని చెప్పారు. క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై దీపికా రెడ్డి, ట్రస్మా రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి, చీఫ్ అడ్వైజర్ జయప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పారావు, ట్రెజరర్ నరేష్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్లపల్లి రమేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు పరమాత్మ చారి, క్రీడాకారుడు మేక దామోదర్ రెడ్డి, స్పోర్ట్స్ కన్వీనర్లు గండి వెంకన్న, తక్కెళ్లపల్లి ప్రభాకర్ రావు, అల్వాల కార్తీక్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, మహబూబాబాద్ మండల అధ్యక్షులు కమ్మగాని కృష్ణమూర్తి, పాఠశాలల కరస్పాండెంట్లు భూపాల్ రెడ్డి, మల్లారెడ్డి, రామకృష్ణ, మైఖేల్, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నివారణకు కలెక్టర్ నారాయణ రెడ్డి పిలుపు



**రంగారెడ్డి, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జిల్లాలో బాల్యవివాహాలను అరికట్టేందుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. నవంబర్ 10న సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన "బాల్యవివాహాలను ఆపండి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన 29 ఫిర్యాదులను సంబంధిత శాఖలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 13, ఇతర శాఖలకు 16 దరఖాస్తులు అందాయని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పత్తి, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల అధికారులు, మండల తహశీల్దారులు పాల్గొన్నారు.

# ప్రజా కవి అందెశ్రీకి హుస్నాబాద్‌లో ఘన నివాళి



**హుస్నాబాద్, నవంబర్ 10(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలుగు ప్రజా సాహిత్యానికి తన పాటలతో కొత్త ఊపిరి నింపిన దళిత బహుజన వాగ్గేయకారుడు, ప్రముఖ కవి అందెశ్రీ హఠాత్ మరణం పట్ల హుస్నాబాద్‌లో తీవ్ర సంతాపం వ్యక్తమైంది. జేఏసీ, జన జాగృతి కళా సమితి సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన సంతాప సభలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ, అక్షర జ్ఞానం లేకుండానే సామాజిక చైతన్యాన్ని కలిగించే పాటలు రచించిన అందెశ్రీ మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు అని అన్నారు. బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ, మానవతా విలువలను కాపాడిన గొప్ప కళాకారుడని కొనియాడారు. జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, "ప్రకృతి కవి, ప్రజా కవి"గా గుర్తింపు పొందిన అందెశ్రీ కవిత్వం మట్టి వాసనలతో కూడిన శ్రమ జీవన సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. మాజీ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ, ఘనీభవించిన మానవీయ కోణాన్ని అందెశ్రీ తన రచనల ద్వారా స్పృశించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కెర సంపత్ కుమార్, కోహెడ కొమురయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, వడ్డేపల్లి వెంకటరమణ, వలువోజు రవీందర్, ముడిక మల్లయ్య, ఎండి హసన్, మార్క అనిల్ గౌడ్, బత్తుల చంద్రమౌళి, గడిపే బాలయ్య, బుర్ర భాగ్య, ముత్యాల సంజీవరెడ్డి, నాంపల్లి సమ్మయ్య, మెతుకు కొమురయ్య, లక్ష్మణ్, ఎనగందుల లక్ష్మినారాయణ, గట్టు రాములు, బత్తుల రవి, వాల నవీన్, ఇజ్జగిరి అనిల్, గట్టు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలి




**యాదాద్రి నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని కొడంగల్ నియోజకవర్గంలో అక్షయపాత్రకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున సెంట్రలైజ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, వీరికి సరైన జీతాలు గాని ఇతర సౌకర్యాలు ఏమి కల్పించకుండా ప్రభుత్వము శ్రమ దోపిడీ చేస్తున్నాదని, నేటి ప్రభుత్వము సెంట్రలైజ్డ్అందజేశారు కిచెన్ పేరుతో అక్షయపాత్ర వారికి కోడంగల్ లో ఈ నెల 14న ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నారు. అలాంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని నేడు రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ కలెక్టర్ల గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో 54, 200 మంది వంట కార్మికులుగా పనిచేస్తున్నారని, వీరి ఉపాధి పోయే ప్రమాదము ఉన్నది కావున ప్రభుత్వము సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎప్పటికప్పుడు పిల్లలకు వేడివేడి భోజనం అందించాలని చెప్పినా, ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ప్రైవేట్ వాళ్లకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తు%శీ%దని అన్నారు. అలాంటి ప్రయత్నము విరమింపజేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని ఈనెల 24 నవంబర్ న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని, కార్మికులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే విధంగా తరలిరావాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రభుత్వము స్పందించి కార్మికుల యొక్క హక్కులను కాపాడాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని మేనిఫెస్టో పెట్టిన విధంగా పదివేల రూపాయలు ఇవ్వాలని ప్రతి నెల 5వ తేదీ లోపల బిల్లులు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు శ్యామ్, పారిజాత, స్వేత,పుష్ప, పూర్ణమా, రమ, వరలక్ష్మి, వరమ్మ, రూప, లక్ష్మి, కౌశల్య, సంతోష లు పాల్గొన్నారు.

## విలేకరుల పిల్లల విద్యకు రాయితీ కల్పించాలి

**- కలెక్టర్‌ను కోరిన ఈ. పద్మారావు కాపు**



**రంగారెడ్డి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా కొంగరికలాన్‌లోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అన్వేషణ ప్రతినిధి ఈ. పద్మారావు కాపు విలేకరుల పిల్లల స్కూల్ ఫీజు రాయితీపై విజ్ఞప్తి చేశారు. విలేకరులు సమాజానికి అద్దం పట్టే బాధ్యతాయుత వృత్తిలో నిరంతరం కృషి చేస్తారని, చాలామంది ఆర్థిక ఇబ్బందులతో పిల్లల విద్యను కొనసాగించడంలో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ప్రభుత్వం, విద్యాశాఖ తరఫున జర్నలిస్టుల కుటుంబాలకు ప్రోత్సాహక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ప్రతిపాదనపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఈ. పద్మారావు మాట్లాడుతూ 'విద్య ప్రతి కుటుంబానికి ప్రాధమిక హక్కు. ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే విలేకరుల పిల్లల విద్యకు చిన్న సహాయం కూడా పెద్ద ప్రోత్సాహమే."

## అందెశ్రీ మరణం తీరని లోటు

**- చిక్కిరి శ్రీకాంత్**



**మహేశ్వరం, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజాకవి అందెశ్రీ మరణం సాహితీ లోకానికి, తెలంగాణ సమాజానికి తీరని లోటని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఆయన మాట్లాడుతూ 'మాయమైపోతున్నాడమ్మా మనీషన్నవాడు", "జయహో తెలంగాణ" వంటి ఉద్యమ గీతాలతో ప్రజల హృదయాల్లో నిలిచిన అందెశ్రీ ఇకలేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన రచనలు ఉద్యమాలకు ఊపిరిగా నిలిచాయి. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు.

## కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరికలు





**మహేశ్వరం, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ**


"గ్రామ రాజకీయాలపై అనుభవం ఉన్నప్పటికీ, తగిన గుర్తింపు లేక చాలామంది నిరాశకు గురవుతున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే ప్రజలకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని భావించి బీజేపీలో చేరుతున్నారు" అని తెలిపారు.

## గంగుల సాయి మనోజ్ వివాహానికి ఆహ్వానం


**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోదరుడు, ప్రముఖ వ్యాపారవేత్త గంగుల సుధాకర్ కుమారుడు గంగుల సాయి మనోజ్ వివాహం ఈనెల 13న జరగనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంలను వారి కార్యాలయాల్లో కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి, వేడుకకు హాజరుకావాలని ఆహ్వానించారు.

## అభ్యుదయ తాత్త్విక వచనాల గొంతుక అందెశ్రీ ఇకలేరు



**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, ప్రజాకవి డా. అందెశ్రీ (అందె ఎల్లయ్య) మృతి తెలంగాణ సాహితీ లోకాన్ని విషాదంలో ముంచింది. 'జయ జయ హే తెలంగాణ' వంటి ఉద్యమ గీతాలతో ప్రజల హృదయాల్లో నిలిచిన ఆయన, సాంస్కృతిక ఉద్యమానికి చైతన్యాన్ని నింపారు. చదువు లేకుండానే కాకతీయ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన ఆయన, పద్మశ్రీతో పాటు అనేక పురస్కారాలు అందుకున్నారు. గొర్ల కాపరిగా జీవితం ప్రారంభించిన ఆయన, శృంగేరి మఠ స్వామి శంకర్ మహారాజ్ ప్రోత్సాహంతో కవిత్వంలో నిలిచారు. 'మాయమైపోతుండమ్మా మనిషన్నవాడు' పాటతో సినీ రంగంలోనూ గుర్తింపు పొందారు. 'గంగ' సినిమాకు నంది పురస్కారం, 'బతుకమ్మ' చిత్రానికి సంభాషణలు రాశారు. కరీంనగర్ కవులతో ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉండేది. 2012లో 'కరీంనగర్ కవిత' పుస్తకావిష్కరణకు, 2014లో తెలంగాణ అవతరణ సందర్భంగా ఆయన పాల్గొన్నారు. సామాజిక స్పృహ, ప్రకృతి ప్రేమ, తాత్వికత ఆయన రచనలలో ప్రతిఫలించాయి. జూలై 18, 1961న సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో జన్మించిన అందెశ్రీ, నవంబర్ 10, 2025న భౌతికంగా దూరమైనా తెలంగాణ మాతృగీతంలో ఆయన స్వరం నిత్యం ప్రతిధ్వనిస్తుంది.

## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన బండి సంజయ్







In continuation to my D.O. letter No. MoS (Home) (BS)/ 3993856/157 dated 03.11.2025 regarding providing the details of bank account of your District for depositing the examination fees of students studying in 10th class.

2. It is to be informed that, I will be bearing the examination fees of students studying in class 10th in the four districts within my parliamentary constituency i.e. Karimnagar, Jagtial, Rajanna Siricilla and Hanumakonda from my Member of Parliament's salary account.

3. In this regard, it is requested to furnish the details of bank account in which the said amount to be deposited and also furnish the details of school wise 10th Class students details and total amount to be deposited at an early possible date.

With regards,

Yours sincerely,

(Bandi Sanjay Kumar)

Smt. Pamela Satpathy, IAS,
Collector & District Magistrate, Karimnagar,
Collectorate Complex, Karimnagar,
Telangana-505001
collector_krmn@telangana.gov.in

**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న 4,847 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.5,45,375ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన వేతనంలో నుంచి చెల్లించారు. "మోదీ గిఫ్ట్" పేరుతో ఈ సహాయాన్ని ప్రకటించిన ఆయన, పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును బీజేపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల విద్యార్థులు పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ ముందుకు వచ్చారని తెలిపారు. ఎంపీగా తన నియోజకవర్గంలోని విద్యార్థులకు చేయూతనిచ్చినందుకు బీజేపి జిల్లా తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు



**యాదాద్రి నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : తెలంగాణ సహజ కవి అందెశ్రీ మరణం రాష్ట్రానికి తీరని లోటు. ఆయన అకాల మరణం తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్ర నష్టాన్ని చేకూర్చిందని ఎన్ డి సి సి బి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' అనే గీతాన్ని ఆయన రచించి చిరస్థాయిలో నిలిచిపోయారు. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆయన రచించిన అనేకమైన గేయాలు రాష్ట్ర ప్రజలు, యువతను ఊరుతలూగించాయన్నారు. ప్రముఖంగా జనజాతరలో మనగీతం జయకేతనమై ఎగురాలి' అంటూ అందెశ్రీ రచించిన గీతం యావత్ తెలంగాణ ప్రజలను మేల్కొలిపి ఉద్యమం వైపు నడిపించింది. రచనల రూపంలో రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. తమ చిన్న కూతురు హర్షిత నిశ్చితార్థం, వివాహ వేడుకలో పాల్గొని పెళ్లి మండపంలో గంట సేపు నిలబడి, మా కూతురు, అల్లుడిని ఆశీర్వదించారని గుర్తుచేశారు. ఆయన ఇంత తొందరగా తుదిశ్వాశ విడిచాడని తెలిసి, మనస్సుకు బాదగా ఉంది. వారి ఆత్మకు శాంతి చేకూరాలి. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి అండగా నిలువాలన్నారు.

## గీతా కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి




**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం జిల్లా కార్యకర్తల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో న్యాలపట్ల రాజుగౌడ్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కో-కన్వీనర్ బొమ్మగాని నాగభూషణం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గీత వృత్తిపై ఆధారపడి లక్షలాది వెనకబడిన వర్గాల కార్మికులు జీవిస్తున్నారని, ప్రమాదవశాత్తు గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయాలపాలైన వారికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేసి సివిల్ అసిస్టెంట్ సర్జన్ పర్యవేక్షణలో వికలాంగుల నిర్ధారణ పద్ధతిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గీత వృత్తి అధునీకరణకు భూమి కేటాయించాలి, రక్షణ కవచాలు, వృత్తి పరికరాలు పంపిణీ చేయాలి. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టాలని, ఏజెన్సీ జిల్లాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి టీఎఫ్టీలు ఇవ్వాలని సూచించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బూర్జువా పార్టీలు ఎన్నికల సమయంలోనే కుల సంఘాలను గుర్తు చేసుకుంటాయని, అనంతరం పట్టించుకోరని విమర్శించారు. గీత వృత్తిదారులంతా ఏకమై జిల్లా కమిటీ ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు గొడిసెల తిరుపతి గౌడ్, పైడిపల్లి రాజుగౌడ్, బండారుపల్లి తిరుపతిగౌడ్, నేరెళ్ల సదానందంగౌడ్, తాళ్లపెల్లి చంద్రయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధిలో ప్రభుత్వం విఫలం -డివైఎఫ్ఐ



**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్రంలో యువతను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకుంటున్న ప్రభుత్వం, ఉద్యోగ ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలమైందని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. తిరుపతి విమర్శించారు. తిమ్మాపూర్‌లో జరిగిన డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాస్ పథకం, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ వంటి అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నేటివరకు అమలుకాలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1126 మంది యువత త్యాగాలు చేసినా, కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగాల విషయంలో విఫలమైందని, రేవంత్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి, పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వెంకటస్వామి, రాజ్ కుమార్, రాజు, రఘు, అభిషేక్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి




**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పౌర సరఫరాలు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.10 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిన నేపథ్యంలో, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని మంత్రులు సూచించారు. వరి, పత్తి, మొక్కజొన్న, సోయా పంటలకు తేమ శాతం తగ్గించి మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వెంటవెంటనే ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, 325 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీరు, తేమ కొలిచే పరికరాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి నర్సింగరావు, మేనేజర్ రజనీకాంత్, వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ శ్రీధర్, సహకార అధికారి రామానుజ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**- కలెక్టర్ పమేలా**



**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), లక్ష్మి కిరణ్ (రెవిన్యూ), డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈసారి మొత్తం 339 దరఖాస్తులు అందగా, వాటిలో కరీంనగర్ నగరపాలికకు సంబంధించి 68, హౌసింగ్ శాఖకు 43 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం - రైతుకు నేస్తం




**పెద్దపల్లి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలో 'నాణ్యమైన విత్తనం రైతుకు నేస్తం ' కార్యక్రమం నిర్వహించారు. గత ఖరీఫ్ సీజన్లో నూతన వరి వంగడాలను సాగు చేసిన రైతుల పొలాలను కూనారం వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీ గన్నమనేని తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రంలో రైతులకు స్వయంగా వరి విత్తనోత్పత్తి, నాణ్యమైన విత్తనం ఎంపిక, చీడపీడల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారి అలివేణి, ఏఈఓ ప్రశాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కొలనుపాకలో నెల రోజులుగా నీళ్లు బంద్..

**ఆందోళన చేపట్టిన మహిళలు**



**యాదాద్రి నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
నెల రోజులుగా నీళ్లు రావడం లేదని ఆగ్రహించిన మహిళలు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఒకటవ వార్డు బస్టాండ్ వెనుక కాలనీలో ప్రజలకు వాటర్ సప్లై లేక నెల.. రోజులు అవుతున్న పట్టించుకునే నాధుడే లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తీరా గ్రామపంచాయతీ కార్యదర్శి ఈ విషయాన్ని తెలుపగా వారు చెక్ చేయగా పైప్ లైన్ పాడైపోయిందని తెలిపారు. 120 మీటర్ల పైప్ లైన్ దానికి కావాలని గ్రామపంచాయతీలో నిధులు లేక పైపు వేయలేక పోతున్నామని పంచాయతీ కార్యదర్శి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డు మహిళలు మాట్లాడుతూ..నెల రోజులుగా నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి మాకు నీళ్లు ఇప్పించాలిని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సమస్యను పరిష్కారం చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, బాలమణి, సత్తెమ్మ, లచ్చమ్మ, రమ్య, మంజుల, మంగమ్మ, రజిత, అనిత,చెండెమ్మ, విజయలక్ష్మి, రాజిరెడ్డి, చంద్రమౌళి గౌడ్, నరసయ్య, కిష్టయ్య, విశ్వనాథం గౌడ్, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

**- కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మతో కలిసి కలెక్టర్ ప్రజల వినతులను స్వీకరించారు. మొత్తం 200 దరఖాస్తులు అందగా, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, వారి ఆశలు నెరవేర్చేలా వ్యవహరించాలని కలెక్టర్ అన్నారు.

# హిస్టరీషీటర్లకు కౌన్సిలింగ్



**కరీంనగర్, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గతంలో కేసుల్లో నమోదైన అనుమానితులను కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇకపై సత్ప్రవర్తనతో ఉండాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్: ఏ. నిరంజన్ రెడ్డి,ఎస్ఐ నరేష్ సూచించారు. గంజాయి, డ్రగ్స్ వలన ఆత్మహత్యలు, కుటుంబాల నాశనం జరుగుతున్న నేపథ్యంలో యువతకు చెడు అలవాట్లపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ సమావేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 10 మంది హిస్టరీషీటర్లు పాల్గొన్నారు.

# విద్యుత్తు మోటార్లకు కెపాసిటర్లు బిగించాలి

**- డి.ఈ.టి బాలయ్య**




**పెద్దపల్లి, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రబీ సీజన్‌లో లో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు రైతులు విద్యుత్తు మీటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని పెద్దపల్లి డి.ఈ.టి బాలయ్య సూచించారు. సోమవారం మండలంలోని ములసాల గ్రామంలో నూతన నియంత్రిక ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల విజ్ఞప్తి మేరకు ములసాలలో నియంత్రిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్తు సమస్యలు ఎదురైతే నేరుగా పనులు చేయకుండా 1912 నంబరుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ దాసరి తిరుపతి, ఏ.ఏ.ఈ కనకం సంపత్, మాజీ సర్పంచ్ ఎలగందుల శంకరయ్య, రైతులు సంపత్, రాజ్ కుమార్, రజనీకాంత్, మహేందర్, హెల్పర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నాయకుల వేధింపులు భరించలేక అంగన్‌వాడీ ఆయా రాజీనామా



**యాదాద్రి నవంబర్ 10 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
: అధికార పార్టీ నాయకుల వేధింపులు భరించలేక ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోని 1వ సెంటర్ అంగన్‌వాడీ ఆయా రజిత తన ఉద్యోగానికి రాజీనామా చేసింది. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని ఐసీడీఎస్ మోత్కూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ యామినికి సోమవారం అందజేసింది. రజిత అంగన్‌వాడీ ఆయాగా గత 14 ఏండ్లుగా సేవలందించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు కక్ష్య సాధింపుతో వేధింపులకు గురి చేస్తుండడంతో విరక్తి చెంది ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు తెలిపింది.

# జమ్మికుంట బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థినిలు అస్వస్థత



**జమ్మికుంట, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణంలోని బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 26 మంది విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ బాధిత విద్యార్థినిలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనపై అధికారులపై మండిపడ్డారు. స్థానిక నాయకులు ఆకుల రాజేందర్, పొనగంటి రవికుమార్, కైలాసకోటి గణేష్, ఆకుల తిరుపతి తదితరులు జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిని సందర్శించి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరబోతోంది



**మంచిర్యాల, నవంబర్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సికింద్రాబాద్ బల్లార్షా రైలు మార్గంలో కాజీపేట వైపు ఎలక్ట్రిక్ పోల్ నంబర్ 261/12 వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ (ఎఫ్ఓబీ) నిర్మాణానికి రైల్వే శాఖ అనుమతి మంజూరు చేసింది. ఈ బ్రిడ్జ్ కోసం స్థానిక ప్రజలు గత కొంతకాలంగా విజ్ఞప్తి చేస్తుండగా, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, దక్షిణ మధ్య రైల్వే జీఎం కు లేఖ రాశారు. రైల్వే అధికారులు లొకేషన్‌ను పరిశీలించి, నిర్మాణానికి సాంక్షన్ ఇచ్చారు. ఈ బ్రిడ్జ్ పూర్తయితే హమాలివాడ, సూర్యనగర్, తిలక్‌నగర్, రాజీవ్‌నగర్, గోపాలవాడ, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డు, వేముల బస్తీ, దొరగారి పల్లె ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. ఈ పనులు వచ్చే ఏడాది డిసెంబర్ లోపు పూర్తవుతాయని ఎంపీ తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న ఈ నిర్ణయం మంచిర్యాల పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. "ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. జై హింద్!" అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.




# రాజాసాహెహెబ్‌పై పెరుగుతున్న అంచనాలు


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్–కామెడీ “ది రాజా సాబ్” చిత్రం పై అంచనాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా ‘రెబెల్ సాబ్’ అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీదారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభిప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. “ది రాజా సాబ్”లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10–14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో “ది రాజా సాబ్” ను 2026 జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, “ది రాజా సాబ్” ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.

# ఇక పై అలాంటి పాత్రలు చేయను..

## షాకింగ్ విషయం చెప్పిన మీనాక్షి

ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత హిట్ 2 సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫుల్ బిజీగా ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ మీనాక్షి చౌదరి.వరుసగా లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలతో అలరించింది. వరుస బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న ఈ అమ్మడు.. ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకుంది. పెద్ద హీరోలతో చేసిన సినిమాలు ఫ్లాప్స్ అయితే తనను బాధ్యురాలిని చేశారని తెలిపింది.లక్కీ భాస్కర్ సినిమాతో తన లక్ మారిందని చాలా మంది అంటున్నారని... ఆ సినిమా నచ్చిందని.. కానీ ఇకపై పిల్లల తల్లి పాత్ర వస్తే నో చెప్పేస్తానని తెలిపింది. తన హైట్ 6.2 అని.. దీంతో తనతో కలిసి మాట్లేందుకు అమ్మాయిలు కూడా ఇష్టపడేవాళ్లు కాదని తెలిపింది.సీనియర్ హీరోలతో నటించేందుకు తనకు ఎలాంటి ప్రాబ్లమ్స్ లేవు అని.. అదో జోనర్ గా భావిస్తానని తెలిపింది. వెంకీతో సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేయడం చాలా ఎంజాయ్ చేశానని.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో విశ్వంభర సినిమా చేయడం గొప్ప అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపింది.తన మీద రూమర్స్ వచ్చినప్పుడు కోపం వస్తుందని.. సోషల్ మీడియాలో అందుబాటులో ఉంటానని.. ఏదైన ఉంటే తానే అనౌన్స్ చేస్తానని చెప్పుకొచ్చింది. సౌత్ ఇండియన్ కల్చర్ తనకు చాలా ఇష్టమని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ అమ్మడు రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది.






# తండ్రిని మించిన తనయుడు..

## రెండ్రోజుల్లోనే చిరు రికార్డ్ బ్రేక్ చేసిన చరణ్

మెగా కుటుంబం మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మెగాస్టార్ చిరంజీవి,మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సినిమాలు, పాటలు, అప్‌డేట్స్‌తో అభిమానుల ఆనందం పీక్స్‌కి చేరుకుంది . అయితే ఈసారి తండ్రి కొడుకుల మధ్య యూట్యూబ్ రికార్డుల రేసు చర్చనీయాంశంగా మారింది. చిరంజీవి తాజా చిత్రం మనశంకర వరప్రసాద్ గారు చిత్రం నుంచి ఇటీవల విడుదలైన ‘మీసాల పిల్ల’ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ సృష్టించింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ఎనర్జిటిక్ మెలోడీ కేవలం కొన్ని రోజుల్లోనే యూట్యూబ్‌లో 50 మిలియన్ వ్యూస్ సాధించి చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ సాంగ్‌పై అభిమానులు చేసిన రీల్స్, షార్ట్ వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి.అయితే ఇప్పుడు ఆ రికార్డును కొడుకు రామ్ చరణ్ బీట్ చేయడం విశేషం. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ‘పెద్ది’ చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ ‘చికిరి చికిరి’ అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాట కేవలం రెండు రోజుల్లోనే 50 మిలియన్ వ్యూస్ దాటింది. 35 గంటల్లోనే ఈ ఘనత సాధించడం విశేషం.తెలుగు మాత్రమే కాకుండా నాలుగు భాషల్లో విడుదలైన ఈ వీడియో సాంగ్ యూట్యూబ్ ట్రెండింగ్ లిస్టుల్లో టాప్ ప్లేస్‌ను దక్కించుకుంది. మరోవైపు చిరంజీవి పాట మాత్రం తెలుగులో మాత్రమే లిరికల్ వీడియోగా విడుదలై, మూడు వారాల్లో 50 మిలియన్ వ్యూస్ సాధించింది.తండ్రి –కొడుకులిద్దరూ ఒక్కొక్కరుగా సోషల్ మీడియాలో ట్రెండ్ సెట్ చేస్తుండటంతో, అభిమానులు “మెగా మ్యూజిక్ ఫెస్టివల్ కొనసాగుతోంది” అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఒకరిపై ఒకరు సెట్ చేస్తున్న ఈ రికార్డులు ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.ఈ రెండు చిత్రాలు బాక్సాఫీస్‌ని షేక్ చేయడం ఖాయం అంటున్నారు.



# అప్ కమింగ్ సినిమాలపై ఆశలు పెట్టుకున్న కృతీశెట్టి

ఉప్పెన సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసి, తొలి చిత్రంతోనే విజయాన్ని అందుకున్న కృతీ శెట్టి కెరీర్ ప్రస్తుతం ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తెలుగులో అవకాశాలు తగ్గిపోవడం, ఇతర భాషల్లోనూ ఆశించినంత విజయం దక్కకపోవడంతో, ఆమె ఇప్పుడు తన అప్‌కమింగ్ చిత్రాలపైనే ఆశలు పెట్టుకున్నారు. మలయాళంలో ఏఆర్ఎం మినహా ఇటీవల కాలంలో కృతీకి పెద్దగా విజయాలు లేవు. ప్రస్తుతం తమిళంలో మూడు చిత్రాలతో ఆమె బిజీగా ఉన్నారు. రవి మోహన్ సరసన నటించిన జీనీ చాలా కాలంగా వాయిదా పడుతుండగా, కార్తీతో కలిసి చేసిన వా వాతియార్ కూడా పెండింగ్‌లో ఉంది. దీపావళికి విడుదల కావాల్సిన ప్రదీప్ రంగనాథన్ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఆలస్యమైంది.

# ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల




ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం ’ప్రేమంటే’ శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట ’పెళ్లి షురూ’ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.